ఉచిత తాగునీటి సరఫరా కోసం కొత్త ట్రాక్టర్‌ను ప్రారంభించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి నియోజక వర్గం కాటీమాయకుంట గ్రామం లో త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉండడంతో గ్రామ మాజీ సర్పంచ్ కొండ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు అందించడానికి నూతన ట్రాక్టర్ ను రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి షోరూమ్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన రాముడన్నకు, కొండా భాస్కర్ రెడ్డికి షోరూం యజమానులు దుష్యాలవతో, గజమాలతో ఘనంగా సత్కరించారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 14, ఏప్రిల్- 2024 | 8 పేజీలు

కమలాపురం నియోజకవర్గం సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర

ఎర్రజెండా ఎగరవేస్తామంటున్న కామ్రేడ్లు

గెలుపునకు అనేక అవకాశాలు

విశాలాంధ్ర - కమలాపురం : భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి కమలాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్ శివరామిరెడ్డి గెలిచి ఎర్రజెండా ఎగరవేశారు. అదే స్థాయిలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో గాలి చంద్ర విజయకేతనం ఎగరవేస్తారని సిపిఐ శ్రేణులు భావిస్తున్నారు. సిపిఐ కడప జిల్లాలో ప్రముఖ నాయకుల కమలాపురం నియోజకవర్గానికి చెందిన వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పేదల పక్షాన అణగారిన వర్గాల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశారు. దున్నేవాడిదే భూమి అని భూ పోరాటాలు చేశారు. స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటాలు చేసి అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన ఘనమైన చరిత్ర సిపిఐకి ఉన్నది. 1952 పార్లమెంటు ఎన్నికలలో జమ్మలమడుగు మండలం పెద్దపసుల గ్రామానికి చెందిన ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గెలిచి వరుసగా నాలుగు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా కొనసాగి జిల్లా ప్రజల మున్ననలు పొందారు. ఆయన భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ ఆయన ఎనిమిది వందల ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర ఆయనది. 1956 కమలాపురం అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి చవి చూసినప్పటికీ ఆర్థిక సాంఘిక సమానత్వం ఉండాలని అనునిత్యం పోరాటం కృషి చేస్తూ ఉన్నది ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నది స్థానిక సంస్థలలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి

2

ఎన్నికల వేళ.. అత్తామేనకోడళ్ల మధ్య విమర్శల జోరు..

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికల వేళ.. అత్తా మేనకోడళ్ల మధ్య విమర్శల జోరు ఊపందుకుంది.మాజీ మంత్రి వివేకా హత్యకు సంబంధించి ఏపీ పీసీసీ చీఫ్ ర్మిలారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆమె మేనత్త వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరి విమలమ్మ శనివారం కౌంటరు ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల సందర్బంగా షర్మిలారెడ్డి కడప జిల్లాలో ఈ నెల 5వ తేదీన ఎన్నికల ప్రచా రానికి శ్రీరాకం చుట్టారు.ఎన్నికల ప్రచారం మొదలుకుని శుక్రవారం పులివెందుల నిర్వహించిన బస్సుయాత్ర వరకు ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైసీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలపై అవే విమర్శలు కొనసాగించారు. శుక్రవారం పులివెందుల నియోజక వర్గ పరిధిలోని వేంపల్లె, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం మండలాలల్లో నిర్వహించిన బస్సు యాత్రలో అచ్చుతప్పు పోకుండా అవే విమర్శలు గుప్పించారు. ఇందుకు ఆమె మేనత్త విమలమ్మ ఘాటుగా స్పందించారు. మాద్యమిక ప్రసారాల ద్వారా షర్మిలారెడ్డికి వివేకా హత్య గురించి ఘాటుగా కౌంటరు ఇచ్చారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఎదుగుదల ఓర్వలేకనే షర్మిలా, సునితా రెడ్డిలు విమర్శలు చేస్తున్నారంటూ విమలమ్మ వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసు కోర్టులో వ్యాజ్యం నడుస్తున్నందున అసత్య ఆరోపణలు చేయవద్దంటూ హితవు పలికారు. ఏదో ఒక విధంగా జగన్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్నారంటూ ఆగ్రహించారు. షర్మిలారెడ్డి, సునితారెడ్డిలుఅవినాష్‌రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు వైఎస్ కుటుంబాన్ని బజారు కీడుస్తున్నారంటూ విమలమ్మ ఆవేదన వ్యక్తంచేశారు. వివేకా హత్య కేసులో సంబంధంలేని జగన్‌ను కూడా లాగు తున్నారని మండిపడ్డారు.విమలమ్మ విమర్శ లకు షర్మి లారెడ్డి కూడా అదే స్థాయిలో స్పందించారు. తమ మేనత్త వైఎస్ జగనన్న పక్షపాతి అన్నారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణ ఆధారంగా తాము మాట్లా డుతున్నా మంటూ కౌంటరు ఇచ్చారు. అవినాష్‌రెడ్డి హంతకుడనితామంతకు తాము సృష్టించ లేదని, అది సీబీఐ విచారణలో తేలిం దన్నారు. పైగా విమలమ్మ కుమారుడికి జగనన్న కాంట్రాక్టు పనులు ఇవ్వడంతో పాటు ఆర్థికంగా కూడా ఆదుకున్నారంటూ విమలమ్మ విమర్శలకు షర్మిలారెడ్డి దీటుగా సమాధానమిచ్చారు. కానీ సోదరిగా మేనత్త విమలమ్మకు వివేకానందరెడ్డి ఎంత సాయం అదించారో అదం తా మరచిపోయి మాట్లాడుతున్నారన్నారు.అటు షర్మిలారెడ్డి ఇటు విమలమ్మల మధ్య కొనసాగిన విమర్శల పర్వం సర్వత్రా చర్చనీయాంమైంది. ఈ విమర్శలు మరెంత కాలం కొనసాగుతాయో వేచిచూడాల్సిందే.

వైఎస్ఆర్ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

ఐదేళ్లు మీ భవిష్యత్తును మంచివారి చేతుల్లో పెట్టండి

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి హామీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్‌రాజశేఖర్ రెడ్డి బ్డిగా తన్ను ఆశీర్వదించి మీ ఓట్లను హస్తం గుర్తుపై వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. షర్మిలా రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ప్రొద్దుటూరుకు రాత్రి 9గంటలకు శివాలయం సర్కిల్‌కు చేరుకుంది. ఈ సంధర్భంగా ప్రజలను ఉద్దేశించి షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఓటు వేస్తారో అయిదు సంవత్సరాల మీ భవిష్యతును మంచి వారి చేతుల్లో పెట్టాలన్నారు. ఒక ప్రక్క ఎంపీగా అవినాష్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా తాను పోటీ చేస్తున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తమ్ముడు వివేకానందారెడ్డిని అతి దారుణంగా హత్య చేసి 5సంవత్సరాలు అవుతున్న కేసు ముందుకు సాగనివ్వకుండా ముఖ్యమంత్రి జగనే మోకాళ్లు అడ్డువేస్తూ హంతకులను రక్షిస్తున్నారన్నారు. సీబీఐ అన్ని ఆధారాలు చూపిస్తున్న హంతకున్ని వెనుకవేసుకొస్తున్న జగన్ మనస్తత్వాన్ని జిల్లా ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. హంతకులకు అధికారం ఇస్తే అధోగతి పాలవుతుందని అన్నారు. వైఎస్ బిడ్డగా, ఎంపీగా నిలబడుతున్న నన్ను జిల్లా ప్రజలు ఆశీర్వదించిన నాడే వైఎస్సార్ ఆత్మ శాంతిస్తుందని అన్నారు. వివేకానందారెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి మాట్లాడుతూ మా నాన్న వివేకాను

2

కాకపుట్టిస్తున్న రాజకీయ సమీకరణాలు.?

గాలివీడు వేదికగా ఎత్తుగడలు

శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి ముమ్మర ప్రచారం

ఆసక్తి రేపుతున్న వైకాపా ఎన్నిక ప్రచారం

విశాలాంధ్ర-గాలివీడు:సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దగ్గరపడే కొద్దీ సరికొత్త సమీకరణాలతో రాజకీయం వేడెక్కుతోంది. ముఖ్యంగా మొన్నటివరకూ ప్రత్యర్థుల స్థానంలో రాయచోటి నియోజక వర్గంలో అసెంబ్లీ అభ్యర్థులుగా తలపడిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఒక్కటవ్వడంతో రాజకీయం రసవత్తరంగా మారింది.ఇటీవల తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి సీఎం జగన్ సమక్షంలో వైస్సార్సీపీ తీర్థం పుచ్చుకోవడంతో వైస్సార్సీపీలో కొత్త జోష్ కనిపిస్తోంది.రాయచోటి నియోజకవర్గంలోనే అతి పెద్ద మండలం కావడం అభ్యర్థి గెలుపులో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్న గాలివీడు మండలంలో శరవేగంగా రాజకీయాలు రంగులు మారుతున్నాయి.ఇప్పటికే నెలరోజులుగా వైకాపా అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ రెడ్డి,టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డిలు ప్రచార రథాలతో గాలివీడు మండలంలో మకాం వేశారు.గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సోదరుల గెలుపుకు ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఇదే క్రమంలో శనివారం నియోజకవర్గంలోని గాలివీడు మండలం నూలివీడు గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఇరువురు కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం ఆసక్తికరంగా మారింది.దీంతో పార్టీ క్యాడర్ లో నూతనోత్తేజం నింపినట్లైంది.ఇదిలా వుండగా వైకాపా అధినాయకత్వం రమేష్ కుమార్ రెడ్డికి రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పజెప్పడంతో పాటు అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తే పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందన్న భరోసా కల్పించడంలో రెట్టించిన ఉత్సాహంతో మీడియా సమావేశం నిర్వహించి మరీ వైస్సార్సీపీ పటిష్ఠతకు తన భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతోందో సూటిగా చెప్పేశారు.అయితే దశాబ్దాల రాజకీయాల్లో తమ కుటుంబ ప్రభావం,మాజీ ఎమ్మెల్యేగా గ్రామాల్లో వున్న తన క్యాడర్ ను ఏమేరకు వైస్సార్సీపీ బలంగా మార్చగలుగుతారో అని ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.ఈ రాజకీయ ఎత్తుగడలు,సమీకరణాలకు గాలివీడు మండలం వేదికగా మారడంతో రానున్న రోజుల్లో ఎత్తులు పై ఎత్తులతో టీడీపీ వైకాపా అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొనబోతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జగన్ రాజకీయ స్వార్థానికే కూలిన అన్నమయ్య, పించా డ్యాంలు

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జగన్ రెడ్డి రాజకీయ స్వార్థానికే అన్నమయ్య, పింఛా డ్యాంలు తెగిపోయాయని మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ కూటమి బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చిట్వేల్ రోడ్డులోని విజయ కన్వెన్షన్ సెంటర్ లో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం లో,పింఛా డ్యాం లలో ఇసుకను వైసిపి అక్రమంగా దౌర్జన్యంగా తీసుకుపోవడం వలన అన్నమయ్య, పింఛా డ్యాం లు తెగిపోయి ఏడారిగా మారిపోయాయన్నారు.డ్యాం లు తెగిపోయి ఇండ్లు, మూగజీవాలు, మనుషులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారిని పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. 2014 లో భారతదేశ ఆర్థిక పరిస్థితి 10 వ స్థానంలోకి చేరిందన్నారు.10 సంవత్సరాలలో మోడీ 5 వ స్థానంలోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మంది

2

జగన్ రాజకీయ స్వార్థానికే కూలిన అన్నమయ్య, పించా డ్యాంలు

(మొదటి పేజీ తరువాయి)

పేద ప్రజలను పైకి తెచ్చారన్నారు. 220 కోట్లు విలువ చేసే వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రపంచంలోని 100 దేశాలకు వ్యాక్సిన్ అందించామన్నారు. కేంద్ర నిధులు 4 కోట్ల 10 లక్షలు ఇండ్లు కట్టించామన్నారు. 50 కోట్లు పైన జన్ ధన్ అకౌంట్లు ప్రారంబించామన్నారు. 10కోట్ల 30 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ ఇస్తున్నామన్నారు. స్వచ్ఛ భారత్ పథకం కింద 12 కోట్లు మరుగుదొడ్లు కట్టించామన్నారు. జగన్ రెడ్డి జిల్లాలను అస్తవ్యస్తంగా విభజన చేసి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందుల పాలుచేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవికి నేను రాజీనామా చేసే నాటికి 90 కోట్లు అప్పులు ఉన్నాయన్నారు. చంద్రబాబునాయుడు 5 సంవత్సరాలలో 1 లక్ష 85 కోట్లు అదనంగా తెచ్చారన్నారు. జగన్ రెడ్డి 5 సంవత్సరాలలో 9 లక్షల కోట్లు అప్పుచేశారన్నారు. అ డబ్బు అంతా ఎక్కడికి వెళ్లిందని నిలదీశారు. 2018 లో చంద్రబాబునాయుడు జిఓ తెచ్చి 2440 కనెక్టివిటీ రోడ్లు, బ్రిడ్జి లు నిర్మాణం కొరకు 3576 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. 2019 లో జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రద్దు చేసి అబివృద్దిని అస్తవ్యస్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అబివృద్ధి నిరోధకుడని విమర్శించారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఆరాచక పాలనను అంతమొదించడమే కూటమి లక్ష్యం అని పేర్కొన్నారు. ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభమైంది కూటమి సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందరం కలసి కట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. ఫ్యాన్ ను ముక్కలు చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ జగన్ రెడ్డి తన అహంకారంతో రాష్ట్రాన్ని అంధకారం చేశారని నిప్పులు చెరిగారు. క్లీన్ స్వీప్ ద్వారా తిరుగులేని విజయం అందించాలని సైనికులకు పిలుపునిచ్చారు. జగన్ పాలనలో ఇసుక, మద్యం, మట్టి మాఫియా చెలరేగిపోయిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాచినేని విశ్వేశ్వరనాయుడు, వెంటేశ్వరరాజు, కట్టా గుండయ్యనాయుడు, పోకల మణి, బిజెపి నాయకులు నాగోతు రమేష్ నాయుడు, సాయి లోకేష్, గడ్డం చంగల్ రాజు, పనతల సురేష్, జనసేన పార్టీ నాయకురాలు కారుమంచి సంయుక్త, పగడాల వెంకటేష్ కూటమి పార్టీల కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

(మొదటి పేజీ తరువాయి)

మా పెద్దనాన్న వైఎస్ఆర్‌ను ఎలా ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. నాలుగు దశాబ్దాలుగా కడప ప్రజల కోసం పనిచేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నల్లమల్ల అడువుల్లో అసువులు బాశరని, మా నాన్న వివేకాను ఇంట్లోనూ క్రూరంగా గొడ్డలితో 7సార్లు నరికి చంపారన్నారు. సీబీఐ నిందితులు ఎవరో తేల్చి చెప్పినప్పటికి అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా జగనే అడ్డుకున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయం ఎక్కడుందని అన్నారు. జిల్లాను ప్రశాంతంగా ఉండాలంటే హంతకులకు ఓట్లు వేయకుండా వైఎస్ షర్మిలా రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్రెడ్డి తులసీరెడ్డి, సీపీఐ నాయకులు రామయ్య, సత్యం, నజీర్‌ఆహ్మద్‌లు పాల్గొన్నారు.

ఇర్ఫాన్ చేరిక: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో మైనార్టీ నాయకులు, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఇర్ఫాన్‌కు షర్మిలా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

వివేకానంద, బాలాజి క్లాత్ మార్కెట్‌లలో ఎమ్మెల్యే ప్రచారం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని వ్యాపార సముదాయాలైన వివేకానంద క్లాత్ మార్కెట్, బాలాజి క్లాత్ మార్కెట్ వస్త్ర దుకాణాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వస్త్ర దుకాణ యజమానులతో కలిసి ప్రతి షాపును తిరిగి మే 13వ తేదిన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని అన్నారు. ఈ ప్రచారంలో ప్రెసిడెంట్ జానపాటి రామకృష్ణ, వైభవ్ శంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పల్లా రామచంద్రయ్య, సెక్రటరీ దేవరశెట్టి రామచంద్రయ్య, టెంపుల్ కమిటి చైర్మెన్ మరియు ఇతర వస్త్ర వ్యాపారస్థులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలో రాజ్యాధికారం బీసీలకే

ఓటు అనే ఆయుధంతో వైసిపి బానిస సంకెళ్ల నుండి బీసీలకు విముక్తి....మండిపల్లి రాంప్రసాద్రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాధికారం బీసీలకేనని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు అయితే ఓటు అనే మీ ఆయుధంతో వైసిపి పాలనలో బీసీల బానిసత్వం నుండి విముక్తి కలిగించే ఆయుధం మీ దగ్గరే ఉందని అది టిడిపికి ఓటు వేసినప్పుడే బీసీలు సమాజంలో స్వేచ్ఛగా సగర్వంగా, సమానంగా రాజ్యాధికారం పొందుతారని చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం, దీన్నేమీద పల్లె, పొలిమేర పల్లెలో జరిగిన జయహో బిసి ఆత్మీయ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి అన్నారు కి టిడిపి బిసిల ప్రభుత్వం అని బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తగ్గించి వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డం పడ్డ ప్రభుత్వం వైసిపి అని గుర్తుచేశారు. గత తెలుగుదేశం పార్టీ బిసిలకు, వారి రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోసించిదని ఆయన బిసిల ఆత్మగౌరవాన్ని ఎక్కడా తగ్గనివ్వం అని ఎప్పటికి వారి వెంటనిలిచి అన్నివిధాలా వారి ఎదుగుదలకు పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న శ్రీనివాస రిజర్వాయర్, ఝరికొన పనులు పూర్తి చేయించి ఇక్కడి వారందరికీ సాగునీరు, త్రాగునీరు అందిస్తామన్నారు. టిడిపి అధికారం లోకి రాగానే మండల బిసిలకు సింహాభాగాన్ని కేటాయిస్తామన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాంప్రసాద్ రెడ్డికి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలు బానసంచాలతో పూలు చల్లుతూ సమావేశానికి తీసుకొచ్చారు ఈ సమావేశంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల గ్రామ బీసీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి ..రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మరొక్కసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మల్లెల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి పంచాయతీలోని లింగాపురం, తాళ్లమాపురం పంచాయతీలోని మూలవారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కమలాపురం నియోజకవర్గం సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలను కైవసం చేసుకున్నది 2005లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో వి.యన్.పల్లి జడ్పీటిసి స్థానానికి సిపిఐ అభ్యర్థి గుజ్జుల ఓబులేసు పోటీ చేసి గెలుపొంది ప్రజా సమస్యలపై జిల్లా పరిషత్ లో గళమెత్తారు గత సార్వత్రిక ఎన్నికలలో కడప పార్లమెంటు అభ్యర్థిగా గుజ్జుల ఈశ్వరయ్య పోటీ చేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలకు భూకబ్జాలు దోపిడీ దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయి ఇటువంటి తరుణంలో నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకులే కాకుండా అధికారం లేకపోయినా భూకబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలు చేస్తున్న నాయకులు ఎన్నికల బరిలో ఉన్నారు వారి అరాచకాలు దోపిడీలు దౌర్జన్యాలను ఇంకా భరించే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరు ప్రత్యాన్మాయం మాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఇండియా కూటమి నుండి సిపిఐ బరులోకి నిలవడంతో ప్రజలు సిపిఐ అభ్యర్థికి ఓటు వేయాలన్న ఆలోచన ఓటర్లు చేస్తున్నారు. కమలాపురం నియోజకవర్గం లో మొదటినుండి ఇప్పటివరకు ప్రముఖ నాయకులు జిల్లా నాయకులు రాష్ట్రస్థాయి నాయకులను వినియోగవర్గం నుండి అందించింది విద్యార్థి యువజన సంఘాలు కార్మిక సంఘాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి ఆరు మండలాలలో గ్రామస్థాయిలలో పలుకుబడి కలిగి ఉన్నది. దేశంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి అనేక ఆర్థిక అరాచకాలకు పాల్పడిరది నిరుద్యోగం నిత్యవసర వస్తువులు పెరగడం పేదలు మరింత పేదలుగా మారటం ప్రభుత్వ సంస్థలు ఆస్తులను ప్రైవేటుపరం చేయటం మతతత్వ గొడవలు పెట్టడం వివాదాస్పద వ్యవసాయ చట్టాలు మతమాధారంగా పౌరసత్వం ఇచ్చే పౌరసత్వ సవరణ చట్టం సిఐఏ చేయటం వాటికి అనుకూలంగా రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ మద్దతు పలకడంతో వారి వ్యాపార రాజకీయ ప్రయోజనాల కోసమే మద్దతు పలకారన్న విషయం ప్రజలకు స్పష్టంగా తెలుస్తున్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి ఇక చెప్పనవసరం లేదు సామాన్యులకు సామాన్యుల ఆస్తులకు భూములకు ప్రాణాలకు రక్షణ కరువైపోయినది వంక, వాగు, గుట్ట, కొండ, పోరంబోగు, దేవాదాయ ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం ప్రైవేటు వ్యక్తుల భూములు కూడా దౌర్జన్యంగా లాక్కోవడం ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. కమలాపురం నియోజకవర్గం నేటికీ వెనుకబడే ఉన్నది. నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల క్రితం ప్రారంభం చేసిన గాలేరు నగరి ప్రజల స్రవంతి జి ఎన్ ఎస్ ఎస్ అందరు భాగంలోని సర్వరాయ సాగర్ వంటి ప్రాజెక్టులు నేటికీ పూర్తికాలేదు రైతులు సాగునీరు లేక ప్రజలకు తాగునీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి ఏర్పడిరది ఇది ఇలా ఉండగా సర్వసాగర్ నుండి భారతి సిమెంట్ పరిశ్రమ కోసం, ఎమ్మెల్యే రవీందర్ నాథ్ రెడ్డి చేపల చెరువు కోసం నీళ్లను అధికారాన్ని అడ్డుపెట్టుకొని తీసుకుపోతున్న పరిస్థితి ఉన్నది. అధికారం పార్టీ నాయకులే కాకుండా అధికారం లేకపోయినా అదిగోరాన్ని చల్లగిస్తూ భూకబ్జాలు చేసిన పరిస్థితి ఈ నియోజకవర్గ ప్రజలందరూ చూశారు. ఇంకా తార రోడ్డు లేని గ్రామాలు సిమెంట్ రోడ్డు లేని గ్రామాలు ఈ నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. చెన్నూరు చక్ర పరిశ్రమ మూసివేసి ప్రతి ఎన్నికల్లో గెలిపిస్తామని చెప్తున్నారు తప్ప ఇంతవరకు తెరిపించిన పరిస్థితి లేదు. ఇలాంటి అనేక సమస్యలు కమలాపురం నియోజకవర్గం ప్రజలను పట్టి కుడిస్తున్నాయి. ఎవరు అధికారంలో ఉన్న ఈ నియోజకవర్గానికి చేసిందంటూ ఏమీ లేదు కాంగ్రెస్ తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందర్నీ చూసి ప్రజలు విసిగిపోయారు కొత్త నాయకత్వం కోసం ఎన్ని రోజులుగా ప్రజలు ఎదురు చూసే ఇటువంటి సందర్భంలో ఇండియా కూటమి నుండి భారత సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి చంద్రను ఓట్లు వేయాలని ఆలోచనలో ప్రజలు ఉన్నారు. గాలి చంద్ర కమలాపురం మండలం పొడదుర్తి గ్రామ ప్రాథమిక విద్యాభ్యాసం చేసి ఇంటర్మీడియట్ డిగ్రీ కమలాపురంలో చేశారు. విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ కలిగి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో ఉంటూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రస్తుతం ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. వారి తల్లి తండ్రి ఇద్దరు కూడా సర్పంచు ఎంపీటీసీ లు గా పని చేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. సిపిఐ కమలాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడం అందులోనూ వివాద రహితుడు గాలి చంద్ర పోటీ చేయటం సిపిఐకి కలిసొచ్చే అవకాశాలు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కడప వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత ఐదేళ్లలో మంచి జరిగి ఉంటేనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అభ్యర్థించారు. తన ఎన్నికల ప్రచారానికి ఈరోజు నుండి శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన ఇంటి వద్ద వైఎస్ఆర్సిపి మహిళా కార్యకర్తలు ఆయనకు దిష్టి తీసి స్వాగతం పలికారు. అనంతరం దేవుని కడప లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలతో పాటు కడప పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గత రెండు పర్యాయాలుగా తనకు ఆనవాయితీగా వస్తున్న వస్తున్న కడప రెండవ డివిజన్ వైయస్సార్ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కడప నగరంలో గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను వివరించి, కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అన్నీ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలంటూ ఆయన కోరారు. కార్యక్రమంలో కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,యువనాయుకులు అహ్మద్ బాషా, ఉమేర్,చాక్ లేట్ గౌస్, పవర్ అల్తాఫ్, సుబ్బారెడ్డి, చెన్నయ్య, జయచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రమేశరెడ్డి, షాంశీర్, సమరనాధరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వైసిపి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాలసుబ్రమణ్యం, కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం నల్లేరుమీద నడకే

టీడీపీ మండల నాయకులు కోనేటిశెట్టి రవిశంకర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయం నల్లేరుమీద నడకేనని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోనేటిశెట్టి రవిశంకర్ అన్నారు. ఆయన శనివారం విశాలాంధ్రతో మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ గాలి వీస్తోందని ఈ గాలికి చిన్న చిన్న పార్టీలు కొట్టుకుపోవడం తథ్యమని తిరిగి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేస్తారని నవ్యాంధ్రప్రదేశ్‌లో తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అభివృద్ధి కుంటుపడిందని అందుకు నిదర్శనం ఏపీలో ఉన్న ఫ్యాక్టరీలు పక్క రాష్ట్రానికి తరలిపోయాయని మాఫియా రాజ్యమేలుతోందని మట్టి, ఇసుక, మద్యం, డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతోందని పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు కన్నెత్తి చూడకుండా పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారని తద్వారా మనకు జరగాల్సిన అభివృద్ధితో పాటు కార్మికులకు ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం చంద్రబాబు నాయుడు 90శాతం పూర్తి చేస్తే కేవలం ఒక్కశాతం కూడా పూర్తి చేయకుండా ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించడంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. ఇప్పటికైనా ఏపీ ప్రజలు తెలుసుకొని ఎన్డీఏ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఒంటిమిట్ట మండలంలో టీడీపీకి 2వేల నుంచి 3వేల మెజారిటీ వస్తుందని జోష్యం చెప్పారు.

వడ్డెర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:దశాబ్దాల కాలంగా సంచార జాతులైన వడ్డెరలు రాజ్యాధి . కారం లేక ఎదుర్కొం టున్న సమస్యలు కోల్పో యిన హక్కుల కోసం రాయచోటి నియోజక వర్గ వ్యాప్తం గా ఉద్యమిస్తామని వడ్డెర నాయ కులు పిలుపునిచ్చారు.ఈనెల 14 ఆదివారం ఉదయం 10 గంటలకు అజయ్ రెసిడె న్సీలో ఏర్పాటుచేసిన వడ్డెర్ల ఆత్మీయ సమా వేశాన్ని జయప్రదం చేయాలని రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా కులస్తుల వద్దకు సుడిగాలి పర్యటన చేసివం దకుపైగా వడ్డెపల్లెలను సందర్శించి ప్రతి వడ్డెర కులస్తునీ కలిసి ఆహ్వా నించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 శాతం ఓటర్లున్నా రాజకీయంగా 2 శాతం కూడా ప్రాధాన్యత లేక ఓట్లయంత్రాలుగా మిగిలి పోయామని కోల్పోయిన హక్కు లను పోరాడి సాధించుకుంటామ న్నారు.రాజకీయ పార్టీల కళ్ళద్దాలు తీసివేసి చూస్తే పూర్తిగా మోసపోయామని తెలిసి నిలదీయడానికి నిర్ణయించుకున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జీవానందం నాగము ని,నాగార్జున చంద్రశేఖర్ రామారా వు శివప్రసాద్ కోటి నారాయణ రామక్రిష్ణ సూరి రెడ్డెయ్య మారు తీశంకర్ శ్రీనివాసులు శ్రీరాములు రాంప్రసాద్ రామచంద్ర రమణ రామాంజులు వెంకటరమణ పాల్గొ న్నారు.

భారతరత్నం.. బాబా సాహెబ్ అంబేద్కర్

అంబేద్కరిజం చెబుతున్నది ఏంటి?
పాలకులు అవలంబిస్తున్న విధానం సరైనదేనా?
విగ్రహాలు పెట్టి దండలు వేస్తే లక్ష్యం నెరవేరుతుందా.!
దళిత, బహుజనులు ఉద్యమించాల్సి ఉందా..!
బోధించి..సమీకరించి..పోరాటంచేయాల్సిన సమయం ఇదేనా..!
నేడు డాక్టర్ అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర -రాజంపేట: సొంత లాభం కొంత మానుకొని పొరుగు వాడికి తోడ్పడే మనుషులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో మహోన్నతుడు అంబేద్కర్. అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి.. అభాగ్యుల పాలిట భవిష్యత్తు కాంతి. పేద, బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సు కోసం, దేశ అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారాయన. బాబా సాహెబ్ గా పేరుగాంచిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా విశాలాంధ్ర ప్రత్యేక కథనం. మహనీయులను గుర్తు చేసుకోవడం.. విగ్రహాలు పెట్టుకొని గౌరవించుకోవటం ఎప్పటి నుండో ఉన్న సాంప్రదాయం. దేశంలో అంబేద్కర్ విగ్రహాలు లక్షలాదిగా కనిపిస్తాయి. ఏ ఊరిలో చూసినా ఈ దేశం నడవాల్సిన దారి ఇదేనంటూ అంబేద్కర్ చూపుడువేలు సూటిగా కనిపిస్తుంది. కానీ అక్కడితో సరిపోతుందా? విగ్రహాలు పెట్టి దండలు వేస్తే లక్ష్యం నెరవేరినట్లేనా? అసలు అంబేద్కర్ ను ఎందుకు గుర్తు చేసుకోవాలి? అంబేద్కర్ అవసరం నేటి సమాజానికి ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికితే గాని ఆ మహనీయుని స్ఫూర్తి ఏమిటో అర్థం కాదు. ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి నేడు. ఈరోజు వచ్చిందంటే చాలు దేశమంతటా ఒకటే సందడి కనిపిస్తుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం అంటూ సంబరాలు.. కోలహాలం. అన్ని రాజకీయ పార్టీలు ఇదే నామస్మరణలో మునిగి తేలుతాయి. రాజకీయ పార్టీ నేతలు పార్టీ కార్యాలయాల నుండి గల్లీ నుండి ఢిల్లీ వరకు బాబాసాహెబ్ పటాలకు, విగ్రహాలకు దండలు వేయడంలో బిజీబిజీగా ఉంటారు. భక్తిగా దండాలు పెట్టడంలో మునిగి తేలుతారు మంచిదే. కానీ ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత, కోట్లాది ప్రజల విముక్తి ప్రదాత స్ఫూర్తి ప్రదాత. ఈ దేశానికి నిజానికి ఏం కావాలో ఏ విధానాలు అవసరమో దూర దృష్టితో రూపొందించిన దార్శనికుడు. రాజ్యాంగంతో ఈ దేశానికి ఓ మార్గాన్ని చూపిన మేధావి. ఆయనను స్మరించుకోవడం దేశానికి ఇప్పుడున్న పరిస్థితులలో అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు వచ్చిన చిక్కల్లా అంబేద్కర్ మాటలు చెప్పుకోవడానికే పరిమితం అవుతున్నారా? లేక ఆయన ఆశయ సాధనకు కూడా మమేకం అవుతున్నారా అనేది అసలు ప్రశ్న. నవభారత నిర్మాణంలో అంబేద్కర్ మార్గమే శరణ్యం. వేల సంఖ్యలో బానిసలుగా బ్రతుకుతున్న కోట్లాది ప్రజల విముక్తిని ఆకాంక్షించాడు. కుల పునాదుల మీద జాతిని, నీతిని నిర్మించలేమని ఆనాడే చెప్పిన అంబేద్కర్.. దేశంలో రావలసిన విప్లవాత్మక మార్పును స్పష్టంగా సూచించాడు. కుల వ్యవస్థను ధ్వంసం కానిది దేశానికి మంచి రోజులు రావన్నాడు. అసలు అంబేద్కర్ ఇజం చెబుతున్నది ఏంటి? వేల ఏళ్లుగా అణిచివేతకు గురైన వర్గాలకు సామాజికంగా ఉన్నత స్థానంలోకి తీసుకువచ్చి సమానత్వం సాధించడం. ఆత్మగౌరవంగా బతకడం.. సమానంగా శ్వాసించడం.. సామాజికంగా.. ఆర్థికంగా.. రాజకీయంగా వివక్షతకు తావులేని అవకాశాలు సాధించడం. మరి ఆ కలలు ఏమయ్యాయి? దేశం ఏ దిశగా పోతుంది? బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యం సహకారం అయ్యిందా అంటే కచ్చితంగా లేదని చెప్పాల్సి ఉంటుంది. బాబాసాహెబ్ కలలు కలలుగానే మిగిలిపోయాయి. దేశంలో కోట్లాదిమంది ప్రజలు ఇంకా అదే కులం పునాదుల మీద నిర్మితమైన సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా అనేక రకాలుగా వివక్షల మధ్య అగచాట్లు పడుతూనే ఉన్నారని చెప్పడంలో సందేహం లేదు.

విస్తృతంగా ఎస్ వెంకటాపురంలో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం విస్తృతంగా కుంభగిరి గ్రామంలో అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, పాలకొండు రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ సతీష్, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవల ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. శనివారం ఎస్ వెంకటాపురంలో గ్రామంలోని చండువాయి కాలనీ, తుడూరు కాలనీ, ఉప్పుటూరు కాలనీలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల

ప్రచారంలో స్వచ్ఛందంగా ఆయా కాలనీల వాసులు కదలి ఎస్.వెంకటాపురం కాలనీలోని ప్రజలు ఓటర్లు అడుగడుగున అపూర్వ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టుతున్నారు. ఎన్నికల్లో ఓటుతో వైసిపికి బుద్ధి చెప్పుతామని ఓటర్లు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో పొత్తపి నరసింహ, కోడి కూతలు శివ, ఈశ్వర్ రెడ్డి, మన్నూరు నరసింహ, చండువాయి రాము, యూత్ లీడర్ గాండ్లపల్లి బాలకృష్ణ, రాందాస్, యేసయ్య, కాసల టైలర్ ఐవారయ్య, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధవటం మండలంలో సుగవాసి ఆత్మీయ పలకరింపు

టక్కోలు, ఎస్సీ కాలనీలో మహిళలు మంగళహారతులు
కోదండ రామాలయాన్ని దర్శించుకున్న, సుగవాసి
గడపగడప ప్రచారానికి, ఏప్రిల్ 15న ముహూర్తం ఖరార్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలంలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. టక్కోలు ఎస్సీ కాలనీవాసులు మంగళ హారతులు పట్టారు. అనంతరం కోదండరామ ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు గ్రామస్తులు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగ వాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 15తేదీ నుండి ఇంటింటికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై కరపత్రాల పంపిణీ చేస్తామని తెలియజేశారు. టక్కోలు ఎస్సీ కాలనీలో మహిళలు మంచినీళ్లు సరిగా రావడం లేదని చెప్పడం చాలా దురదృష్టకరమని కూతవేటు దూరంలో పెన్నానది ఉండగా కాలనీ వాసులకు త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా కొన్ని వాగ్దానాలు ఇవ్వలేమని ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని సమస్యల పరిష్కారం కోసం కృషి

చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డిరాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి, రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాజా నాయుడు, మాచుపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చిరెడ్డి, దేగల వారి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి, అసెంబ్లీ బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, పార్ల శ్రీనివాసులు జ్యోతి సుబ్బారెడ్డి అయ్యప్ప నాయుడు, జింకా శివ, బండి ఓబులేసు, పొట్ట శివ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి - టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్డులోని సాయికృష్ణ సినిమా థియేటర్ ముందు భాగంలో ఉన్న గుడిసెలు శనివారం సాయంత్రం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు ఓబులేసు, రమాదేవి, మల్లమ్మ, మంజు, మద్దిలేటి యల్లప్ప, మారెమ్మలకు చెందిన పూరి గుడిసెలు కాలిపోయి నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని టిడిపి మైనార్టీ నాయకులు మౌలా పఠాన్, బత్యాల చంగల్ రాయులు అనుచరులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, యామల ఈశ్వ రయ్య డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బాధితు లను ఆప్యాయంగా పలకరించి ఎలా జరిగిందని వివ రాలు అడిగి తెలుసుకున్నారు. భయపడవద్దు మీకు మేము అండగా ఉంటాం అధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం సంబం దిత అధికారుల దృష్టికి తీసుకుపోయి పేదలకు న్యాయం చేయాలని కోరారు. అగ్ని ప్రమాద బాధితులకు మౌలా భోజనం ఏర్పాట్లు చేసి మానవత్వం చాటుకున్నారు. అగ్ని మాపక ఎస్ఐ విజయ్ కుమార్ తమ సిబ్బంది ఫైరింజన్ తో అగ్నిప్రమాద సంఘటనా స్థలానికి వెళ్లి మంటలు పక్కకు వ్యాపించకుండా ఆర్పివేసి పెను ప్రమాదాన్ని తప్పిం చారు. ఫైర్ సిబ్బంది శేషయ్య, నవీన్ కుమార్, సివి రాజు, పవన్ కుమార్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

మన్నూరులో టిడిపి అభ్యర్థి సుగవాసికి బ్రహ్మరథం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా కూటమి తరుపున పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్ర మణ్యంకు శనివారం మన్నూరు 18 వ వార్డులో అను ముల గుండం మనోహర్ ఆధ్వర్యంలో భారీ ప్రచార కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి తరపున పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్ర మణ్యం వార్డులో పర్యటించి రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాజంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే అనుములగుండం మనో హర్ ఆధ్వర్యంలో అధికార పార్టీ వైఎస్సీపీ నుండి సుమారు 50 కుటుంబాల వరకు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాజంపేట టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ పట్టణం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబాషా ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రంజాన్ సం దర్భంగా జరిగిన ఈద్గాలో కొంతమంది మైనారిటీ నాయకులు షాది ఖానాకు 50 సెంట్ల స్థలం కేటాయిం చారని సహకారం అందించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు మైనారిటీలు జీవితాంతం రుణపడి ఉండాలని, కొన్నింటికి వైఎస్సార్ సీపీ నాయకుల పేర్లు పెట్టాలని సూచించడం, మంచిది కాదని అలాగైతే ఈద్గా స్థలానికి అప్పటి నాయకుడు శివరామకృష్ణ రావు కేటాయించారు కాబట్టి అక్కడ ఆయన పేరు పెట్టాలా, అప్పటి బిజివేముల వీరారెడ్డి 30 ఎకరాలు కేటాయించారని, అక్కడ వీరారెడ్డిగా పేరు పెట్టాలా అని వారిని ప్రశ్నించారు. ఎందుకు ఉపయోగపడని స్థలంలో షాది ఖానా నిర్మాణం చేయడం పద్ధతులు పాటించకుండా చందాలు వసూలు చేసి అవసరమైన నిర్మాణాలు చేయకుండా, ఆ నిధులు దుర్వినియోగపరచడం కూడా మంచిది కాదని వారన్నారు, మైనారిటీ లందరూ

ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థి బొజ్జ రోషన పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డినిగెలిపించు కోవాలని ముస్లింలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు జహంగీర్ భాష సీనియర్ నాయకులు హుస్సేన్ పీరా సిమెంట్ షరీఫ్ షరీఫ్ నగర మైనార్టీ అధ్యక్షులు భాష రసూల్ ముస్తఫా మహబూబ్ బాషా సిరాజ్ కాట్రాజ్ తదితరులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కమలాపురంలో పసుపుజెండా ఎగురవేస్తాం:పుత్తా చైతన్య ధీమా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంలో పసుపుజెండా ఎగురవేస్తామని యువనేత, తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన వీరపు నాయుని పల్లెలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి చైతన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి వైసీపీ అసమర్థ పాలన ఎండగడుతూ జరగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా సూపర్‌సిక్స్ పథకాలతో చేకూరు ప్రయోజనాలను తెలియజేశారు. ప్రస్తుత జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో ఇరవై ఏళ్ళ వెనక్కు వెళ్లిందని చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలు ఈ ఐదేళ్లపాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి పేద, బడుగు బలహీనవర్గాలపై మోయలేని ఆర్థికభారం మోపారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసు కోవాలని రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎన్డీఏ కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెదేపా నేతలకు గ్రామంలో అడుగడుగునా సాదరస్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. పలువురు శ్రేణులు తేనేటి విందు ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. మరికొందరు అల్పాహారం ఏర్పాటు చేశారు. అంతకుముందు సుమారు 70 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. వీరికి చైతన్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పాతవారితో సమానంగా కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపిస్తేనే అభివృద్ధి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి కోడూరు మండలంలోని దంతేరపల్లి గ్రామంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, టిడిపి మండలా ధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి బొజ్జ రోశన్నను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కూటమి తోనే సాధ్యమన్నారు. ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి జగన్ అధికారం చేపట్టి వారి స్వలాభం చూసుకున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేదని వారు అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబును సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, పవన్ కుమార్, రామమోహన్ రెడ్డి, గోడి రమణారెడ్డి, జనసేన నాయకుడు నంద కిషోర్, ఉట్టి శ్రీనివాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వైసీపీలో పెద్దపీట

రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్రం శుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పెద్దినేనికాల్వ పంచాయితీలో ఇంటి ఇంటి ప్రచారంనిర్వహించారు.బేస్తపల్లిలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వైసీపీలో పెద్దపీట రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు బీసీ మైనారిటీ లకు పెద్దపీట వేసిన నాయకుడు జగనన్నయని జగనన్న పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు గౌరవంగా బతుకుతున్నారంటే దానికి కారణం జగనన్న. గ్రామ సచివాలయాలు కల్పం ద్వారా ఒకటిన్నర లక్షల ఉద్యోగాలు పొందాలని రాష్ట్రం సంక్షేమంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని వృద్ధాప్య పింఛన్, వితంతువుల పింఛన్, అమ్మవడి, ఆసరా, చేయూత, విద్యా దీవెన ,వసతి దీవెన,ఫీజు రియంబర్స్మెంట్, ఇలా అన్ని సంక్షేమ ఫలాలు వాళ్లకి అందిస్తూ సమాజంలో గౌరవంగా బ్రతక దానికి జగనన్న సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్నే రావాలన్నారు. బేరిపల్లి, అనంతరం శ్రీ నాగరపమ్మ దేవాలయంలో ప్రతేక పూజలు నిర్వహిం చారు. బండకాడ ఈడిగపల్లి, కొత్తపల్లి, కురవపల్లి, పెద్దినేనికాల్వ రాచపల్లి, మాలపల్లి, భూడిదేటిపల్లి, పేదినేని కాల్వ క్రాస్, రెడ్డివారిపల్లి, మాలపల్లి, మాన్యంవారిపల్లి, తొట్టి హరిజనవాడ, నారపరెడ్డిగారిపల్లి, చెరుకువాండ్లపల్లి, రాజపురం, బట్రాజుపల్లి, ఈడిగపల్లి పెద్దినేనికాల్వ గ్రామ ప్రజలు నాయకులకు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, యర్రపురెడ్డి అజంత రాణి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, పేదినేని కాలువ ఉప సర్పంచ్ రఫీక్, మాజీ ఎంపిటిసి రమణ,రవిప్రకాష్ రెడ్డి,శివ ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, రెహమాన్ ఖాన్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంటపంపల్లి జడ్పీ హై స్కూల్‌లో డైనింగ్ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి జెడ్పీ హై స్కూల్‌లో విద్యార్థుల కోసం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ ఉన్నం లక్ష్మి నారాయణ స్మారకార్థం నిర్మించిన డైనింగ్ హాల్‌ను విశ్రాంత పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు అత్తలూరి శేషా చల పతి రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ 1973-76 మధ్యలో ఈ పాఠశాలలో చదివి రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థితికి వెళ్లానని ఐనా కూడా చిన్నప్పుడు చదివిన పాఠశాలకు ఏదో చేయాలన్న ఉద్దేశంతో ఈ భోజనశాలను నిర్మించానని తెలి పారు.మా బావగారైన స్వర్గీయ లక్ష్మి నారాయణ పేరుతో ఈ భోజన శాలను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు దీనిని సక్రమంగా వినియోగించుకోవాలని అయన కోరా రు. ఇక్కడ చదివి విద్యార్థులు ఉన్నత స్థితికి వెళ్లి ఎక్కడ ఉన్నా చదివిన పాఠశాలను మర్చిపోకూడదు అని చేతనైనంత సహాయం

చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి ఎటు వంటి సహకారం కావాలన్నా ముందు ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివరాం, రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ ఉన్నం సుధాకర్ రావు, ఉన్నం ఉమా మహేశ్వర్ రావు, లాయర్ ఆదినారాయణ రావు, ఉన్నం కిరణ్ కుమార్, ఉన్నం నాగేంద్ర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి నలుగురు బహిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కడప నియోజకవర్గానికి చెందిన చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత, తాటగిరి నిర్మల, విజయలక్ష్మిలను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కడప నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ గురించి, పార్టీ నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందున వారిని పార్టీ నుండి బహిష్కరించడం జరిగినది. ఇక పైన వారు పార్టీ గురించి కాని పార్టీ నాయకుల గురించి కాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనబడునని తెలిపారు.

గుండెపోటుతో ఏపీజీబీ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-పులివెందుల: గుండెపోటుతో ఆంధ్రప్రగతిగ్రామీణబ్యాంక్ ఉద్యోగి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శనివారం పులివెందుల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. పులివెందులకు చెందిన రామ్మోహన్‌రావు ఏపీజీబీలో అసిస్టెంటు మేనేజరుగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన్ను ఇన్‌స్పెక్షన్ కోసం కడప ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఇదిలావుండగా శుక్రవారం రాత్రి సుమారు 12గంటల ప్రాంతంలో రామ్మోహన్ రావుకు హఠాత్తుగా చాతి నొప్పి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యం కోసం పట్టణ పరిధిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో రామ్మోహన్‌రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన అకాల మరణం పట్ల సహచర బ్యాంక్ ఉద్యోగులు దిగ్భ్రాంతి చెందారు. రామ్మోహన్ కుటుంబానికి వారు సంతాపాన్ని ప్రకటించారు.

బ్రాహ్మణపల్లెలో వైసీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని 32వ వార్డు బ్రాహ్మణపల్లె గ్రామంలో మాజీ కౌన్సిలర్ రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాల నిర్మాత సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. నవరత్నాల పేరుతో పేదల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక రకమైనటువంటి సంక్షేమ పథకాలు రూపొందించి వాటి అమలుకు దృఢ సంకల్పంతో పనిచేసి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందున్నారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రామలక్ష్మణ లాంటి జగన్మోహన్ రెడ్డిని అవినాష్ రెడ్డిని గెలిపించి సంక్షేమ రాజ్యాన్ని సృష్టించుకునేందుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జేసి ఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డానియల్ బాబు, కౌన్సిలర్ కోడి రమణ, వైకాపా నాయకులు బండల మురళి, నాగరాజు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-లింగాల: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని బిటెక్ భార్య మారెడ్డి లతారెడ్డి కోరారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా బిటెక్ రవి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిలు ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. ప్రజలు ఆలోచించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని, టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తారన్నారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రచారంలో టీడీపీ నాయకులు దేవిరెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, భారతీయ జనతా పార్టీ ఎన్నికల కార్యాలాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు వంకల శశి భూషణ్ రెడ్డి, బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బసవి రమేష్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ అభ్యర్థి బొజ్జ రోసన్న అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి విజయ జ్యోతిని ప్రజలు ఆదరించండి - సిపిఐ

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు : సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు శ్రేయోభిలాషులు, బంధువర్గం మద్దతుతో రాబోయే ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని విజన్ కోచింగ్ సెంటర్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి రవి అధ్యక్షతన నాలుగు మండలాల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బద్వేలు నియోజకవర్గ ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి విజయ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఇండియా కూటమి అధికార పీఠం ఎక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి 10 సంవత్సరాల నుంచి దేశాన్ని అస్తవ్యస్తం చేసిందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ఆ ప్రాతిపదికన ఓట్ల కోసం చేయని ప్రయత్నం లేదన్నారు. దేశాన్ని అమ్మేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అభ్యర్థి విజయ జ్యోతి మాట్లాడుతూ అందరికీ సేవలు చేసి అభివృద్ధి కోసం పాటుబడే వారికి ఓట్లు వేసి చట్టసభల్లో ఉంచాలన్నారు. ఓటు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని సరైన నాయకుల్ని ఓటు ద్వారా ఎన్నుకొని అసెంబ్లీకి, పార్లమెంట్ కు పంపించాలని నేటి పరిస్థితుల్లో దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ అవసరం రాష్ట్రానికి ఉందన్నారు. మీ అమూల్య ఓటును వేసి వేయించి తనను, పార్లమెంట్ అభ్యర్థి షర్మిలమ్మను గెలిపించాలని ఆమె కోరారు. ఇండియా కూటమి అభ్యర్థి విజయజ్యోతికి మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఒక ప్లాన్ ప్రకారం ప్రచారాన్ని చేపట్టి ఇంటింటికి వెళ్లి ఓటరన్న మద్దతు తీసుకుంటామన్నారు. నాలుగు పర్యాయములు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేలుగా గెలిచిన కనీసం దళితునికి ఒక లెటర్ ఇచ్చే సాహసం చేయలేక పోయి అగ్రకులాల వారికే పెత్తనం కట్టబెట్టారని మండిపడ్డారు. మరి ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఎన్నికలకు వస్తున్నారని, రబ్బరు స్టాంపులకు ఓటువేసి మనం తప్పుచేయవద్దని, చట్టసభల్లో మనకోసం పాటు బడి అభివృద్ధి కోరే వారికి ఓటువేయాలన్నారు. వీటన్నిటిని చేయగలిగే శక్తి ఒక్క విజయజ్యోతికి ఉందన్నారు. అందుకే మామద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ప్రజల సొమ్మును కర్పూర హారతిచేస్తున్నాయని, ఇలాంటి పార్టీలకు బుద్ధిచెప్పే అవకాశం వచ్చిందన్నారు. 10 సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని రాష్ట్రం, దేశం చాలా దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని ఇవన్నీ గమనించి ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఇండియా కూటమి అభ్యర్థులకు వేయించాలని ఈ కౌన్సిల్ సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్మిక సభ్యులు పిడుగు మస్తాన్, సుబ్బారెడ్డి, జాకోబ్, ఫిరోజ్, చెన్నయ్య, ప్రసాద్, అనిల్, రమణ, విశ్వాసం, షాహిద, గర్రమ్మ, యర్రబల్లి ప్రసాద్, సునీల్, నారాయణ, కిరణ్, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

బద్వేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్డి విజయజ్యోతి

విశాలాంధ్ర-అట్లూరు : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్డి విజయ జ్యోతి పేర్కొన్నారు. శనివారం బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు మండలంలో లింగాలకుంటలోని గంగయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపి నుండి కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ కార్యక్రమంలో విజయ జ్యోతి మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఎన్డి విజయ జ్యోతిని ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ పింఛన్ రూ. 4000 వికలాంగులకు 6000 ప్రతి మహిళకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు. అలాగే బద్వేల్ తాలూకా అభి వృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బద్వేల్ మున్సిపల్ అధ్యక్షుడు అచ్యుత రాజు, గంగయ్య, విజయ్ కుమార్ రెడ్డి,పగడాల నరసింహ, చిన్న రామిరెడ్డి, రాజారెడ్డి వెంకటరామిరెడ్డి మద్దిలేటిపాల్గొన్నారు.

విద్యుత్ లైన్లు మీదకు ఒరిగిన చెట్టు కొమ్మలు తొలగింపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యుత్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించి శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ లైన్లు మీదకు ఒరిగిన చెట్టు కొమ్మలను హిటాచ్ యంత్రం ద్వారా తొలగించామని విద్యుత్ డిఇఇ ఎం.భాస్కరరావు పేర్కొన్నారు.అవసరమైన సమయంలో విద్యుత్ వినియోగదారులకు ముందస్తు సమాచారం అందించి పనులు చేడతామన్నారు.చెట్ల కొమ్మలను హిటాచ్ యంత్రం ద్వారా తొలగించే సమయంలో లైన్ శ్రీనివాసులు వారి సిబ్బంది దగ్గర ఉండి ఎక్కడ ఏలాంటి సంఘటనలు జరగకుండా పనులు చేయించారు.

సంక్షేమం వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-లింగాల: అభివృద్ధి, సంక్షేమం వైసీపీతోనే సాధ్యమని ఆ పార్టీ లింగాల మండల ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం ఇంటిఓయపల్లె, కమ్మవారిపల్లి, రామాపురం గ్రామాలల్లోశనివారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొండలదిన్నెలో వరద విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాలెం మండలంలోని తొండలదిన్నె గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి, పురుషోత్తం రెడ్డిల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా బీసీలకు పెద్దపీట వేసి రాజకీయంగా ముందుకు తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. వైసీపీ అరాచక పాలన అంతం కావాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, చల్లా రాజగోపాల్, గౌస్ తేదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో

శ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-మదనపల్లి: శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ప్రశాంత్ నగర్ లోని శ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ ఎన్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్ నందు జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపు నందు అత్యధిక మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు ప్రథమ సంవత్సరం ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. అనంతరం వద్ద మార్కులు సాధించిన విద్యార్థులకు కేక్ కట్ చేసి తినిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పవన్ కుమార్ రెడ్డిని

అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

విశాలాంధ్ర-రామసముద్రం: మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షుడు దిన్నిపల్లి గంగిరెడ్డి తెలిపారు .శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి లక్ష రూపాయలు ఆదాయం వచ్చే విధంగా చూస్తామన్నారు. పంట రుణమాఫీ గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పారు. అన్ని రంగాల్లోనూ మహిళలకు పెద్దపెట్టవేస్తామని చెప్పారు. పవన్ కుమార్ రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు కార్యక్రమంలో శ్రీనివాసులు వెంకటరమణ రెడ్డప్ప కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

వైకాపాను సంక్షేమ పథకాలు గెలిపిస్తాయి:హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: :-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రధానంగా సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని పంచాయతీరాజ్ అధ్యక్షులు జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు హబీబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పీలేరు మండలం ఎర్రగుంట పల్లి పంచాయతీ అగ్రహారంలో చింతల ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కన్వీనియర్ రీతిలో పీలేరు మండలంలో జగనన్న కాలనీలు కేటాయించడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని తద్వారా సంక్షేమ పథకాలు వైకాపాకు గెలుపుకు నాంది పలుకుతుందని ఆయన ఉద్ఘాటించారు.

వైకాపాను గెలిపించుకొనుటకు సమిష్టిగా కృషి చేయాలి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొనుటకు సమిష్టిగా అందరూ కృషి చేయాలని వైకాపా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం పీలేరు మండలం ఎర్రగుంట ఎర్రగుంటపల్లి పంచాయతీ అగ్రహారంలోని జయరామిరెడ్డి మామిడి తోపు నందు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వ హయాంలో 99.99% హామీలను నెరవేర్చడం జరిగిందని ప్రతి ఒక్కరికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వడం జరిగిందని ఆయన అన్నారు. రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డిని పీలేరు శాసన సభ్యులుగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించుటకు ప్రతి కార్య కర్తకృషి చేయాలని ఆయన ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రేణులు నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం ఎక్కడ??

నకిలీ మద్యం తాగి 33 వేల మంది మృతి కి ప్రభుత్వమే కారణం -ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి : సంపూర్ణ మద్యపాన నిషేధం ఎక్కడ జగన్ రెడ్డి... నకిలీ మద్యం త్రాగి 33 వేల మంది మృతి కి ప్రభుత్వం కారణం కాదా..రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది కిడ్నీ, లివర్ వంటి సమస్యలతో తీవ్ర సతమతం అవుతున్నారు.. ఆనాడు దశలవారీగా మద్యపాన నిషేధం చేసి మళ్లీ ఓట్లు అడుగుతానన్న హామీ మరచి నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష సూటిగా ప్రశ్నించారు. శనివారం ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాసిరకం మద్యం వల్ల 33,వేల మంది కిడ్నీలు చెడిపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ మద్యం త్రాగడం వల్ల 30 లక్షల మంది లివర్,కిడ్నీలు తదితర సమస్యలతో బాధపడుతున్నారు.మదనపల్లి కి చెందిన కొంతమంది వ్యక్తులు జగన్ మద్యం వల్ల కిక్కు ఇవ్వడం లేదని ఆ ఉద్దేశంతో కర్ణాటక రాష్ట్రం రాయపాడుకు వెళ్లారు. అక్కడ మద్యం సేవించి మదనపల్లికి వస్తుండగా మద్యం కిక్కు ఎక్కువై చీకిలబయలు వద్ద ఐదు మంది చనిపోవడం జరిగింది.ఈ ఐదు మంది చనిపోవడం పరోక్షంగా జగన్ ప్రభుత్వమే కారణమన్నారు.మద్యం షాపుల నందు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు తీసుకోరు..క్యాష్ రూపంలోనే తీసుకుంటారు.ఈ డబ్బు ఎక్కడికి పోతుందని ఆయన నిలదీశారు. సంపూర్ణ మద్యపాన నిషేధం ఏమైందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ప్రశ్నించారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తే ప్రజల కిడ్నీలు, లివర్లు రాసి ఇచ్చేయాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రం లో క్వాలిటీ మద్యం అందుబాటులో లేదు..ధరలు చూస్తే భారీగా ఉన్నాయి.ప్రశ్నిస్తే అక్కడే ఉన్న గుండాలు ప్రజలపై దాడులు చెయ్యడం బాధాకరం అన్నారు.వైసీపీ నాయకులు ఈ ఎన్నికల్లో మద్యం ఆదాయం ద్వారా వచ్చిన లక్ష కోట్లును పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.మళ్లీ అధికారంలోకి రావడమే వారి లక్ష్యంగా ప్రజల సొమ్మును నకిలీ మద్యం ద్వారా దోచుకున్నారు. మదనపల్లి ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలు ఇప్పుడైనా కళ్ళు తెరవాలని ఆయన కోరారు..ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.రేపు చంద్రబాబు నాయుడు సియం అయ్యాక ఎవరెవ్వరు తప్పులు చేశారో, వారందకి పై వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల భూములకే కాకుండా, ప్రాణాలకు సైతం రక్షణ ఉండదన్నారు.ఈ నెలరోజులు కష్టపడి రాష్ట్రాన్ని మళ్లీ రాక్షసుడి చేతుల్లోకి పోకుండా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు యస్. ఏ. మస్తాన్, జి. వి. నాయుడు, నాగూర్ వలి, శ్రీరామ వినోద్ కుమార్,కాపు సంఘం జిల్లా నాయకులు గిరీష్, శంసిర్,వెంకటేశ్వర్లు, సోమశేఖర్, దుర్గా,లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

జోరుగా వైసిపి నాయకుల ప్రచారం

తోడుగా నరేష్ కుమార్ రెడ్డి,శశాంక్ రెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లి : జోరుగా హుసారుగా వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ప్రచారంలో జోరు పెంచారు.ఆయనకు తోడుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,యువ నాయకుడు శశాంక్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లి రూరల్ బొమ్మనచెరువు,కోటవారి పల్లి, మాలేపాడు, పెంచిపాడు పంచాయతీల నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు. స్థానిక మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి,ఇతర నాయకులకు హారతులు ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు వెలుగు చంద్ర,సర్పంచులు గణేష్, సాలమ్మ, నారాయణస్వామి, కొత్తపల్లి వైసీపీ కన్వీనర్ మహేష్ బాబు,కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పండంటి బిడ్డ కోసం గర్భిణీ సేవలు

విశాలాంధ్ర-పీలేరు: -అపాయకర స్థితిలో ఉండే గర్భిణీ స్త్రీలు రిస్కు దశకు చేరుకోకుండా ప్రత్యేక సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ గర్భిణీ స్త్రీలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పీలేరు పట్టణ పద్మావతి నగర్ లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా పండంటి బిడ్డకోసం ప్రత్యేక ఆరోగ్య సేవల గుర్చి గర్భిణీలకు వివరించారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర , ఉపకేంద్ర, ఆరోగ్య సేవలు,ప్రతి నెల ప్రత్యేక ఆరోగ్య పరీక్షలతో కూడిన ప్రధాన మంత్రి మాతృత్వం సురక్షిత అభియాన్ లాంటి ప్రతిష్టాత్మక ఆరోగ్య సేవలు ద్వారా అందే మెరుగైన ఆరోగ్య సేవలు, మరియు పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ద్వారా అల్ట్రా సౌండ్ సేవలతో పాటు, శస్త్రచికిత్స సేవలు , గర్భిణీ మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులు సదా మీ ఆరోగ్య సేవలకు మీ సంక్షేమం కోసం సిద్ధంగా ఉంటామని,తల్లి బిడ్డ మరణాల నిర్మూలన కు ప్రతి గర్భిణీ స్త్రీ సేవలు పొంది సహకరించాలని డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు.కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ స్థానిక ఏ యన్ యం విజయకుమారి,సి హెచ్ ఓ అయేషా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పీలేరులో రెవిన్యూ లీలలు

ఇద్దరికీ ఒకే పట్టా

కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు వేడుకోలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో రెవిన్యూ లీలాలే లీలలు ఒకే పట్టా ఇద్దరికీ ఇచ్చినా వైనం.తనకు కలెక్టర్ స్పందించాలని,రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి తన గోడును తెలియజేస్తానని భాదిత మహిళ వేడుకొని తగిన న్యాయం చేయాలని అంటుంది. పీలేరు మండలం,మదనపల్లి రోడ్డు కుమ్మరపల్లి సమీపమున ప్రభుత్వం ఇచ్చిన కాలనీలో ఒకే పట్టా పది నెలల వ్యవధిలో ఇద్దరు లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగింది.రెండవ సరి పట్టా పొందిన వ్యక్తి పునాదులు తీసి గుణాతం వేయడం జరిగింది,తర్వాత మేము ఎమ్మార్వో గారిని కలిసి సమస్యను తెలియజేసి,వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బదులు గా ఎమ్మార్వో సైట్ ఓపెన్ అవ్వడం లేదని,ఎలక్షన్ అయిపోయిన తర్వాత మమలిద్దరిని (ఒకే పట్టా పొందిన ఇద్దరిని) పిలిపించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇకమీదట ఆ ప్రదేశంలో నిర్మాణాలను ఆపాలని కూడా ఎమ్మార్వో సదరు వ్యక్తిని ఆదేశించడం జరిగింది.పై షరతులకు అతను ఆరోజు ఒప్పుకొని,మళ్లీ ఇప్పుడు గుణాతం తొట్టి కట్టడం జరుగుతుంది.ఈ అంశంపై పోలీస్ వారికీ కంప్లేట్ ఇవ్వడం జరిగింది.ఆ ప్రదేశంలో పనులను నిలపాలని చెప్పి మొదటిగా పట్టా పొందిన నేను పోరాటం చేస్తున్నాను అంటుంది.

ఎన్ డి ఏ కూటమిని గెలిపించండి

ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-పీలేరు: -షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాది ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని అదేవిధంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఎన్ డి ఏ కూటమికి ఎం ఆర్ పి ఎస్ పూర్తిస్థాయి మద్దతు తెలుపుతోందని అందులో భాగంగా పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని, రాజంపేట పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించుకోవడం మా బాధ్యతని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ స్పష్టం చేశారు.పీలేరు నియోజకవర్గం ఎం ఎస్ పి ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ, విశిష్ట అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా ఇన్చార్జి అయినటువంటి దుమ్ము చిన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ సంధి పాకుల ఎర్రయ్య, పీలేరు నియోజకవర్గం ఎంఎస్పి కో ఇన్చార్జ్ ముల్లంగి రెడ్డప్ప, ఎం ఆర్ పి ఎస్ కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, సీనియర్ నాయకులు గండికోట హుస్సేనయ్య, ఎం ఈ ఎఫ్ నాయకులు రవీశ్వర, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు వాల్మీకిపురం గంత బాలకృష్ణ, పీలేరు చరణ్ కుమార్, ఎంఎస్పి నాయకులు దండు రమణ, నాగరాజ, బేతపూరి వెంకటరమణ కె.వి పల్లి యువ నాయకులు రాజేష్, పీలేరు యువ నాయకులు రాజశేఖర్, అన్నవరం అజయ్ కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు మెచ్చిన నేత బాబాసాహెబ్ అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన మరియు రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతల్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్స వాలలో భాగంగా ప్రేమలయం నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రీ్యలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా సేవా తాత్పరులు యువ నాయకులు ఉమైర్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మొద టగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ప్రపంచ దేశాలు మెచ్చిన భారత దేశం గర్వించ దగ్గ నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అయన అందిం చిన రాజ్యాంగం ద్వారానే నేడు ప్రజలు స్వేచ్ఛ, సౌభ్రత్రు త్వంతో అన్ని హక్కులు పొంది సంతోషంగా వున్నారని తెలిపారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం మండలం మారెళ్ళ మడక పంచాయతీ గండిక్షేత్రంలో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం పుల్లంపేట మండలం రామసముద్రం పోలి గంగయ్య భార్య కనకమ్మ కుటుంబ సభ్యులుశనివారం రూ.1,00,500 లు విరాళం అంద జేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రం అందజేసినట్లు చేసి నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు.

గుడిపాడు తుమ్మల పెద్ద కొండారెడ్డి బ్రదర్స్ వైకాపా నుండి పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తుమ్మల వీర మునిరెడ్డి కుమారులు వైకాపా నాయకులు తుమ్మల పెద్ద కొండారెడ్డి, తుమ్మల శివశంకర్ రెడ్డి, తుమ్మల నారాయణరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, మైదుకూరు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ సముచితస్తానం కల్పిస్తానని అందరు నాకోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిదని అలాగే మీకోసం నేను కూడా ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి తో పాటు సీనియర్ తెదేపా నేతలు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

మా అన్నను గెలిపించండి..టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర - సుండుపల్లి : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని గ్రామం లో భాగంగా ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. పాలెంగడ్డ బిడికి,రెడ్డివారిపల్లె, బండి మాలపల్లె, తొగురుపల్లి, మాచిరెడ్డిగారిపల్లె, వాయలొడ్డు బిడీకి,చిన్న బిడికి, వంకవార బిడికీలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మా అన్న సుగవాసి బాలసుబ్రమణ్యంను గెలిపించాలని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు గ్రామాల ప్రజలను కోరా రు. రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు ప్రచారానికి బ్రాహ్మరథం పట్టారు. సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు

మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల పాటు మా కుటుంబానికి అండగా ప్రజలందరూ ఉంటున్నారని ఈ సార్వత్రిక ఎన్నికల్లో మా అన్న బాలసుబ్రమణ్యం అత్యధిక మెజారిటీతో గెలిపించాలనిఅన్నారు.మీ ప్రాంతానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పులివెందుల: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు దినేష్‌రెడ్డి కోరారు. ఎన్నికల నేపధ్యంలో ఆయన శనివారం వేము ల మండలంలోని పెర్నపాడు,గొల్లలగూడూరు గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల ముఖ్యమంత్రి జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించారు. ఈ క్రమంలో పులివెం దుల అసెంబ్లీ అభ్యర్థిగా జగన్, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. రాబోవు ఎన్నికల్లె ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటితో విజయం సాధించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి, వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, వైసీపీ సీనియర్ నేత లింగాల రామలింగారెడ్డి, పిసిబి డైరెక్టరు మరక శివ కృష్ణ రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, వైసీపీ నాయకుడు వెంకట నారాయణ, సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి, నాగెళ్ళ హర్ష వర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,చల్లా సునీల్‌కుమార్, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు నాయకులు అభి మానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దాయనతోనే సాధ్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దా యనతోనే సాధ్యం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి కోడలు నంద్యాల మీనా, కుమార్తెలు మెట్టుపల్లె అనురాధ, వెన్నపూస అరుణమ్మలు పేర్కొ న్నారు. ఎన్నికల ప్రచారలో భాగంగా వారు మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులోని మిట్టమడి వీధి, నాగేంద్రానగర్, వరలక్ష్మి అపార్ట్‌మెంట్‌నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగా శివకళ్యాణి, తేదేపా పట్టణ అధ్యక్షులు భోగాల లక్ష్మి నారాయణమ్మ, నంద్యాల లక్ష్మి, నంద్యాల శిల్ప, కోటా శ్రీదేవి, భానుమతి, సుశీల, సుహాసిని, చీమల రాజశేఖర్ రెడ్డి, జయరామ్, కృష్ణారెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసుల రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21న పూర్వ విధ్యార్థుల సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురాళ్లపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 21వ తేదిన పూర్వ విధ్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆహ్వా న కమిటీ ప్రతినిధులు పుట్టా ప్రభాకర్ యాదవ్, ఎలిచర్ల నరసింహారెడ్డి, పాలకొలను రమణారెడ్డి, నరసింహులు శనివారం సమావేశంలో తెలి పారు. 1983-84లో 10వ తరగతి బ్యాచ్ విధ్యార్థిని విధ్యార్థులు నిర్వ హించే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనవచ్చని అన్నారు. ఆనాటి గురు దేవులుఎస్.లాల్ పీర్ సాహెబ్, కే.సరోజమ్మ, విద్వాన్ గానుగపెంట హను మంత రావు, ఆకుల వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డిపల్లె ఓబుల్‌రెడ్డి, తోట మాల కొండయ్య తదితరులు హాజరౌతారన్నారు.మరిన్ని వివరాలకు పాలకొలను రమణారెడ్డి 96206 85691, గానుగపెంట హనుమంత రావు 94407 10399 అనే నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

అభివృద్ధి చేశాం..ఆశీర్వదించండి

సమిష్టి కృషితో అత్యధిక మెజార్టీ సాధిస్తాం

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: సీఎం జగన్ సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభి వృద్ధి చేశానని మరొక్కమారు ఆశీర్వదించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శని వారం గాలివీడు మండలంలోని నూలివీడు,సీసీ పల్లె, గుండ్ల చెరువు, గరుగుపల్లి గ్రామాల్లో వైస్సార్సీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం మీడియా సమా వేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి చేరడంతో మరింత బలం చేకూరిందన్నారు.రానున్న రోజుల్లో అందరం కలసి కట్టుగా పనిచేసి,అటు నియోజక వర్గ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఏ అభ్యర్థిగా తనను,ఎంపీ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను మరోమారు ఆశీర్వదించి, ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వైస్సార్సీపీ అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి వేల కోట్లరూపాయలను కేటాయించి రాయచోటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.కరువు పీడిత ప్రాంతమైన రాయచోటిని అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మద్దతుతో అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు గడికోట సుదీప్ రెడ్డి,మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్ మొద్దీన్ (ఎస్. కె),తదితరులు పాల్గొన్నారు.

వైకాపా గెలుపుకోసం కృషి చేస్తాం..వైకాపా నాయకుడు శేఖర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అందరూ మద్దతు తెలిపి పాపిరెడ్డిపల్లె గ్రామం నుండి వైకాపా గెలుపుకోసం సమి ష్టిగా అందరూ కలిసి కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుడు శేఖర్ పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో మైదుకూరు ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లె అశోక్‌కుమార్ రెడ్డి(బాబూ జి) ప్రచారంలో ఇంటింటికి వెల్లి వైకాపాకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, వైకాపా మాజీ సర్పంచ్ భర్త రాయపురెడ్డి రమణారెడ్డి మరియు ఉప సర్పంచ్ భర్త వైకాపా యువ నాయకులు, కాంట్రాక్టర్ నరసింహారెడ్డితో కలిసి సన్మాన కార్యక్రమం చేపట్టారు. సన్మానం అనంతరం ఇంటింటికి తిరిగి ప్రచారంతో పాటు గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్ధి శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని, ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం నందిపల్లె పంచాయతీ పరిధిలోని ఆరోగ్యనగర్, గొల్లపల్లె, నాగిశెట్టిపల్లె, బోదవాడలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరానారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సర్పంచ్‌లు వాకమల్ల అనంతరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే వైసీపీని గెలిపించాలి

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, వైసీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు ఆకేపాటి భరత్ రెడ్డి, వైసీపీ మండల ఇంచార్జ్ మేడా మధు సూదన్ రెడ్డిలు తెలిపారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లి, సంటిగారిపల్లి, మూలపల్లి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, లీగల్ సెల్ కార్యదర్శి నాయబ్ రసూల్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి వలిచాన్ పాల్గొన్నారు.

100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మిట్టా భాస్కర్‌రెడ్డి, రామాంజల్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వారీ వర్గీయులు కడప తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్ధి భూపేష్ సుబ్బరామిరెడ్డి, జమ్మలమడుగు బీజేపి అసెంబ్లీ అభ్యర్ధి ఆదినారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తెలుగు దేశం పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. అక్కడ ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం నేదరపేట గ్రామానికి చెందిన సుమారు 15కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సంధర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్ధానం ఉంటుందని, కూటమి తరపున పోటీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్ధుల విజయానికి కృషి చేయాలని కోరారు.

ఆర్ధికసాయం అందజేత

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ళ మండలంలోని రామాయపల్లి గ్రామానికి చెందిన వైసీపీ సచివాలయ కన్వీనర్ అల్లూరి ఓబయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. కాగా ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి అల్లూరు ఓబయ్యని పరామర్శించి ఆర్ధిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, పోరుమామిళ్ల టౌన్ వైసీపీ ముఖ్య నాయకులు అల్లా (అన్వర్ భాష), హబీబ్ భాషా, నాయుడు (బాలసుబ్బయ్య నాయుడు) , దాదా పీర్, రకుల్, గౌస్ పీర్, రంగాచారి, బాబు, గోపాల్, షరీఫ్, రమణయ్య, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సైకో దిగిపోవాలి :జడ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి జడ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సరస్వతి నగర్, లక్ష్మీ నగర్ ఏరియాలలో ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని ఈ అరాచక పాలన అంతమొందించే సమయం ఆసన్నమైందన్నారు. రెండు నెలల్లో రాష్ట్రం బాగుపడుతుందని ఏదో ఒకలాగా ఈ 60రోజులు ఓపిక పట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానే ఆయన చెప్పిన సూపర్‌సిక్స్ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అతికారి విశ్వం, యువ నాయకులు సుబ్బరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోపిడి పాలనకు చరమగీతం పాడండి : టీడీపీ నేత నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలోనూ, ప్రొద్దుటూరులోను దోపిడి పాలనకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం అంతా దోపిడికి పాల్పడుతూ దొంగల రాజ్యంలా పాలన సాగిస్తున్నారన్నారు. మద్యం నిషేధం అంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చాక మధ్య నిషేధాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో జే బ్రాండ్లను ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి వారిని దోచుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం మద్యం అమ్మకాలు ఎంత, నాన్ అకౌంట్ ద్వారా అమ్మకాలు చేస్తూ ఆ వచ్చిన మొత్తం డబ్బును జగన్ ఇంటికి చేరుతున్నదని ఆరోపించారు. ఇటివల జంగారెడ్డి గూడెంలో కల్తి మద్యం తాగి 25మంది మృత్యువాత పడ్డారని ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. జగన్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను వైకాపా నాయకులే భ్రష్టుపట్టిస్తున్నారని అన్నారు. వాలంటీర్లను వైసీపీ ప్రచారపు కార్యకర్తలుగా వాడుకోవడంలో ఎన్నికల కమీషన్ సీరియస్‌గా ఉండటంతో వాలంటీర్లను ఈ ఎన్నికల వరకు జోక్యం లేకుండా చేసిందన్నారు. వాలంటీర్లు ఎవ్వరూ రాజీనామ చేయాల్సిన అవసరం లేదని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని వాలంటీర్లకు చంద్రబాబు హయాంలో రూ.10వేల వేతనం ఇస్తాం అన్నారు. క్యాలిఫైడ్ ఉన్నవారికి పదోన్నతులు కల్పిస్తామని అన్నారు. వాలంటీర్లు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని వైసీపీ నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ బాలయ్య, వెంకటకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జేబీ హాస్పిటల్‌లో రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జరీలు

జేబీ హాస్పిటల్ సీఈవో డా.జయ భారతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జేబీ హాస్పిటల్ నందు రోబోటిక్ కీళ్ల మార్పిడి చికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాయలసీమలోనే ప్రముఖ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల కేంద్రం గా జేబీ హాస్పిటల్ పేరుగాంచింది. రోబోటిక్ కీళ్ల మార్పిడి చేయించుకున్న వారితో కలిసి శనివారం నగరంలోని జేబీ హాస్పిటల్ లో ప్రముఖ కీళ్ల మార్పిడి, కీ హెూల్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్ బాషా మీడియా సమావేశం నిర్వహించారు. రాయలసీమలోని మొట్టమొదటిసారి కీళ్ల మార్పిడిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 40 సంవత్సరాల పైబడి అపార అనుభవం కలిగిన వెలీస్ జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ వారి రోబో కీళ్ల మార్పిడి సర్జరీలు తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో కీళ్ల మార్పిడి చేయించుకోవడం ద్వారా అతి తక్కువ కోత, అతి తక్కువ రక్తస్రావం ఉంటుందన్నారు. అలాగే 100 శాతం ఖచ్చితత్వం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇన్ఫెక్షన్ శాతం అతి తక్కువగా ఉంటుందన్నారు. సర్జరీ అనంతరం త్వరగా కోలుకుంటారని వివరించారు. జేబీ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీలు చేయించుకున్న వారు నేలపై క్రింద కూర్చుంటున్నారని, పద్మాసనం కూడా వేస్తున్నారని తెలిపారు. ఈ విధమైన కీళ్ల మార్పిడి సాంకేతికత భారతదేశంలోనే అతి తక్కువ సెంటర్లలో చేస్తున్నారని అందులో ఒకటి జేబీ హాస్పిటల్ అని చెప్పారు. అనంతరం జేబీ హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఎ. జయ భారతి మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అతి కిష్టమైన 16 రోబోటిక్ సర్జరీలను డాక్టర్ జహంగీర్ భాష బృందం విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో సర్జరీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జేబి హాస్పిటల్లో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ ఉబేదుల్లా, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు నిరంతర పర్యవేక్షణ చేయడంతో పేషెంట్ త్వరగా సాధారణ స్థితికి వస్తున్నారని చెప్పారు.

అవినాష్‌రెడ్డిపై ఆరోపణలు అర్ధరహితం: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: కడప పార్లమెంటు వైసీపీ అభ్యర్ధి వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఏపీ పీసీసీ చీఫ్ ఆరోపణలుఅర్ధరహితమని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామలక్ష్మణ్‌రెడ్డి వెల్ల డించారు. వైఎస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిపై షర్మిలారెడ్డి వ్యాఖ్యలపై ఆయనతో పాటు వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశా ధికారి రాఘవేంద్ర రెడ్డిలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని హంతకుడు అంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. వైఎస్ అవి నాష్ రెడ్డి మంచితనం ఎలాంటిదో కడప జిల్లా ప్రజలందరికీ తెలుసు అని అన్నారు వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారికి ఆర్థికంగా అండ దం డలు అందిస్తున్నది ఎవరో షర్మిల ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. షర్మిల చేసిన ఆ వ్యాఖ్యలు వినడానికే చాలా భయంకరంగా ఉన్నాయన్నారు. మసి పూసి బూడిద జల్లి తుడుచుకొమంటారని తుడుచుకుంటూ పోతే తిడుతూనే ఉంటారని తప్పుడు ఆరోపణలు మాట్లాడేవాళ్లు ఎంతైనా మాట్లాడుకోవచ్చని ఇటువంటి వారికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను పెరుగుదల నాలుగోసారి..!

వసూళ్లకు ఒత్తిడి పెంచుతున్న పుర సిబ్బంది

ఎర్రగుంట్ల పురవాసులపై రూ. 1.05కోట్లు భారం

గగ్గోలు పెడుతున్న పట్టణవాసులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కొత్త విధానంలో పెరిగిన ఆస్తి పన్ను వివరాలు పట్టణ స్థానిక సంస్థలకు చేరడంతో పన్ను మొత్తం వసూళ్లకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గత నెలాఖరు వరకు పాత బకాయిలతో సహా వసూలు చేసిన సిబ్బంది ఇప్పుడు కొత్త ఆర్థిక సంవత్సరం పన్ను కూడా చెల్లించాలని ప్రజలపై ఒత్తిడి పెంచుతున్నారు. గత ఏడాది (2023-24) ఆస్తి పన్నుపై 15% పెంచి 2024-25 సంవత్సరానికి సిద్దం చేసిన తాకీదులను పురపాలక శాఖ వెబ్‌సైట్‌లో పెట్టారు. జగన్ ప్రభుత్వంలో ఆస్తి పన్ను పెరగడం ఇది నాలుగోసారి. ఆస్తి మూలధన విలువ ఆధారంగా పన్ను విధించే విధానాన్ని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించినా వైకాపా సర్కారు 2021-22 నుంచి అమలు చేసింది. అప్పటి నుంచి పాత అసెస్‌మెంట్లపై ఏటా 15శాతం చొప్పున ఆస్తి పన్ను పెంచుతున్నారు. ఆస్తి పన్ను వసూళ్లపైన గతంలో ఉన్న విధానానికి ఈ ప్రభుత్వం స్వస్తి పలికింది. దాంతో ప్రజలే పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీ కార్యాలయాలకు, వార్డు సచివాలయాలకు వెళ్లి ఆస్తి పన్ను ఎంత పెరిగిందో తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వార్షిక అద్దె విలువ ఆధారంగా ఐదేళ్లకోసారి ఆస్తి పన్ను పెంచే పాత విధానం అమల్లో ఉన్నప్పుడు పుర సిబ్బంది ప్రజల ఇళ్లకు వెళ్లి తాకీదులు ఇచ్చేవారు. పాత పన్ను ఎంత, కొత్తగా ఎంత పెరిగింది ? చెల్లించాల్సిన మొత్తం ఎంత ? ఇలా వారికి సమగ్రంగా వివరించేవారు. కానీ కొత్త విధానంలో పెరిగిన పన్నుతో కలిసి అసెస్‌మెంట్లను పురపాలిక శాఖ వెబ్‌సైట్‌లో పెడుతున్నారు. ఇప్పుడు దీన్ని తెలుసుకోవాలంటే..ఎన్ని కుటుంబాలకు ఇంటర్నెట్ సదుపాయం ఉంది ? అవకాశం ఉన్న వారిలో ఎందరు వెబ్‌సైట్ చూసి తమ ఇళ్లపై పెంచిన పన్ను వివరాలు తెలుసుకోగలరు ?ఇళ్లకు వెళ్లి తాకీదులు ఇస్తే.. పెంచిన పన్నుపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుందనే ఉద్దేశ్యంతోనే అసెస్‌మెంట్లు వెబ్‌సైట్‌లో పెడుతున్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో కొత్త ఆర్థిక సంవత్సరంలో పెరిగిన ఆస్తి పన్ను ఎంత ? గత ఏడాది డిమాండ్‌పైఎంత పెరిగింది ? వంటి వివరాలు పురపాలిక శాఖ గోప్యంగా ఉంచుతోంది. వెబ్‌సైట్‌లోను ఈ వివరాలు ఇప్పటి వరకు పెట్టలేదు. సంబందిత అధికారులు సమాచారం ఇవ్వడం లేదు. వెబ్‌సైట్‌లో వివరాలు పెట్టడం ద్వారా ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుందన్న ఉద్దేశ్యంతో ఈ గోప్యతను పాటిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఎర్రగుంట్ల పురప్రజలపై రూ. 1.05కోట్ల అదనపు భారం

ఈ ఆర్థిక సంవత్సరం 15శాతం పెంచిన మేరకు ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా ఎర్రగుంట్ల పురప్రజలపై రూ. 1.05కోట్ల మేర భారం పడనుంది. 2020-21లో 10519 ఇళ్లకు రూ. 1.38కోట్లు చెల్లించాల్సి ఉండగా పెరిగిన 15శాతంతో కలిపి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10888 ఇళ్లకు ఆస్తి పన్ను కింద రూ. 2.09 కోట్లు చెల్లించాల్సి ఉంది. అంటే గృహ యజమానులపై రూ. 1.05కోట్లు అదనపు భారం పడిందని చెప్పవచ్చు.